క్లుప్తంగా

నేడు జగనన్న సురక్షపై శిక్షణ

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లె, కంభంవారిపల్లె, పాలమంద, ఊటుపల్లె సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ సమావేశాలు నిర్వహించనున్నట్టు జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరుకావాలని కోరారు.

డాక్టరేట్ ప్రదానం


నాగరాజు

శాంతిపురం: మండలంలోని నడింపల్లికి చెందిన గొర్రెల నాగరాజుకు ద్రావిడ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్న నాగరాజు వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శైలమ్మ పర్యవేక్షణలో పరిశోధన పత్రాలను సమర్పించారు. 'రాసాని రచనలు- మానవ సంబంధాల పరిశీలన' అంశంపై పరిశోధనతో ఆయన పీహెచ్‌డీని పొందారు. శనివారం డాక్టరేట్ పత్రాన్ని వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు నుంచి అందుకున్నారు.

వైభవంగా కల్యాణోత్సవం


స్వామివారి కల్యాణోత్సవం

చౌడేపల్లె: మండలంలోని సింగిరిగుంట వద్ద వెలసిన విజయ వినాయక స్వామి ఆలయంలో ఆదివారం సిద్ధి బుద్ధి గణపతి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు అర్చనలు, అభిషేకాలు, హోమాలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

నలుగురు జూదరుల అరెస్టు

రొంపిచెర్ల: నలుగురు జూదరులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. చిచ్చిలివారిపల్లె పంచాయతీ కుమ్మరపల్లె సమీపంలో ఆదివారం సాయంత్రం పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారంతో దాడి చేసినట్టు తెలిపారు. నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.6.200 స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఏఎస్‌ఐ మధు, హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, వేణు, హనీఫ్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు చేతిరుమాళ్ల పంపిణీ


విద్యార్థులకు పంపిణీ చేసిన చేతిరుమాళ్లు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాల్లోని విద్యార్థులకు దాత పొన్నమాకులపల్లి మురళీకృష్ణ రూ.6 వేలు విలువజేసే చేతి రుమాళ్లను ఆదివారం పంపిణీ చేశారు. హాస్టల్‌లో చదువుకునే పేద పిల్లలకు చిరుసాయం చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దాతను హాస్టల్ వార్డెన్‌ను సోమచంద్రారెడ్డి అభినందించారు. ఇందులో సమాజ సేవకులు మునెప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు పల్లెబాట

రామకుప్పం: మండలంలో సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల్లెబాట కార్యక్రమంలో పాల్గొనున్నట్లు చిత్తూరు ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త భరత్ తెలిపారు. మండలంలో సోమవారం ఉదయం 9 గంటలకు పంద్యాలమడుగు, పీఎంకే తాండా, 10 గంటలకు గొరివిమాకులపల్లి, 11 గంటలకు బందార్లపల్లి, 12 గంటలకు ముద్దనపల్లి, నారాయణపురం తాండా, మధ్యాహ్నం 1 గంటకు మణీంద్రం, 2 గంటలకు సింగసముద్రం, 3 గంటలకు రాజుపేట, బైపరెడ్లపల్లి, 4 గంటలకు చెల్దిగానిపల్లి, సాయంత్రం 5 గంటలకు కొంగనపల్లి గ్రామాల్లో సమావేశాలు, మంగళవారం ఉదయం 9 గంటలకు 89 పెద్దూరు, ననియాల తాండా, 10 గంటలకు వీర్నమల, పెద్దతాండా, గుట్టూరుతాండా, చిక్కపల్లి తాండా, 11 గంటలకు బళ్ల, మధ్యాహ్నం 12 గంటలకు ఉన్సిగానిపల్లి, మధ్యాహ్నం 1 గంటకు విజలాపురం, 2 గంటలకు కెంచనబళ్ల, 3 గంటలకు రామకుప్పంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం

గుడిపాల: తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి, లయన్స్ క్లబ్, సరస్వతి చారిటబుల్ ట్రస్ట్ (చిత్తూరు) ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మసముద్రం కెయంరెడ్డి జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, వైద్య శిబిరం నిర్వహించనున్నారు. 35 నుంచి 60 ఏళ్లలోపు మహిళలు స్విమ్స్ పింక్ బస్సులో వైద్యపరీక్షలు చేయించుకోవచ్చని, ఇందుకోసం మహిళలు విధిగా ఆధార్ కార్డ్‌ను తేవాలని నిర్వాహకులు తెలిపారు. సుమారు 7వేల నుంచి రూ.10వేల వరకు వ్యయమయ్యే రొమ్ము, గర్భాశయ ము ఖద్వార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారు. 15 మంది మహిళా డాక్టర్లు, 15 మంది వైద్యసిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రతి గడపలో సంతోషం కనిపిస్తోంది

- ఏ ఇంటికి వెళ్లినా మహిళలు ఆనందంగా స్వాగతిస్తున్నారు
- ఇంటి వద్దే సంక్షేమ పథకాలు అందుతుండడంపై ఆనందం
- ప్రతి ఇంటికీ సగటున రూ.లక్ష పైగా చేకూరిన లబ్ధి
- ఎమ్మెల్యే వెంకటేగౌడ


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు


గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో సాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రతి గడపలోనూ జనం ప్రభుత్వ పాలనపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లవద్దకు వెళ్తున్న ఎమ్మెల్యేను స్వాగతించి చిరునవ్వుతో తమకు సమస్యలు ఏమీ లేవని చెబుతున్నారు. సంక్షేమ పథకాలు తమ ఇంటికి చేరాయంటూ జనం సంతోషంగా చెబుతున్నారు. సొంత బంధువులు ఇంటికి వచ్చినట్లు ఎమ్మెల్యేను ఆప్యాయంగా ఇంటిలోకి ఆహ్వానించి టీ, కాఫీ ఇచ్చి మర్యాదలు చేస్తున్నారు. గ్రామాల్లో అక్కడక్కడ డ్రైన్లు, రోడ్లు, భూములకు సంబంధించిన వ్యవహారాలు మినహా వ్యక్తిగత సంక్షేమ పథకాలపై పెద్దగా ఇబ్బందులు లేనట్టుగా స్పష్టమవుతోంది. ప్రతి గడపలోనూ కనిష్టంగా లక్ష నుంచి గరిష్టంగా రూ.ఏడు లక్షల దాకా సాయం అందినట్టు వలంటీర్లు అందిస్తున్న సంక్షేమ బుక్‌లెట్ల ద్వారా తెలుస్తోంది.

జనమే ఆయన లోకం..

స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మాజీమంత్రి అమరనాథరెడ్డి (టీడీపీ)పై 33 వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే ఏడెనిమిదిసార్లు కూడా వెళ్లారు. ఇలా ఉండగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రంలోనే పలమనేరు టాప్-20లో నిలిచింది. ఇప్పటి దాకా తాము ఎందరో ఎమ్మెల్యేలను చూశామని కానీ జగనన్న పాలనలో ఒక ఎమ్మెల్యే ఇన్నిసార్లు మా ఇళ్ల వద్దకు వచ్చి పేరు పెట్టి మరీ పిలుస్తూ ఆప్యాయంగా పలకరించడం ఇప్పుడే చూస్తున్నాం ? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడుగుతున్నారు.. మీ పాలన చాలా బాగుందయ్యా అంటూ జనం దీవిస్తున్నారు.

విమర్శకులకు పథకాలే సమాధానం

పెద్దపంజాణి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి గిట్టని వారు అవాస్తవాలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారికి జగనన్న సంక్షేమ పథకాలే సమాధానమని జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. ఆదివారం చలమంగళం పంచాయతీలోని చిన్నేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వివిధ శాఖల అధికారులతో కలసి 375 కుటుంబాలను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతుండడంతో పేదలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆరాధ్య దైవంగా భావిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల కన్వీనర్ భాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ చైర్మన్ శంకరప్ప, సచివాలయాల కన్వీనర్ పృథ్వీ, మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు సుహేల్, తమ్మిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఏఎంసీ డైరెక్టర్ సురేష్, స్థానిక సర్పంచ్ ఫాజిలా, ఎంపీటీసీ నాహీర, మాజీ ఎంపీటీసీ కృష్ణప్ప, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, నాయకులు లతీఫ్, సన్నప్పరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అమరనాథ రెడ్డి, రాజారెడ్డి, నిడిగుంట అంజప్ప, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదుమమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


సదుం: పూజల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె సదుం ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యుడు సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, కవితమ్మ, రేణుకమ్మ, అభినయ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, నవాజ్‌బాషా, టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పార్టీ కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల పరిహారం చెక్కుల పంపిణీ


పుంగనూరులో బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప

పుంగనూరు: విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. పుంగనూరు మున్సిపాలిటీలోని నక్కబండలో పది రోజుల క్రితం ఆసిఫ్ అనే యువకుడు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. అలాగే శ్రీకాళహస్తి పట్టణం మార్క్స్‌నగర్ వద్ద చాంద్ బాషా అనే వ్యక్తి మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పరిహారాన్ని మంజూరు చేసింది. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ట్రాన్స్‌కో ఏఈ ధనుంజయమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: మండలంలో సోమ, మంగళవారంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఆదివారం మంత్రి పర్యటన జరిగే పంచాయతీల్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు సమష్టిగా పర్యటనను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రామకుప్పం పోలీస్‌స్టేషన్ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు అందరూ హాజరుకావాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎస్‌ఐ కృష్ణయ్య, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

బండకిందపల్లె పాఠశాలకు రూ.46 లక్షల మంజూరు



తరగతి గదుల నిర్మాణానికి పునాదులు తీస్తున్న జేసీబీ, నేషనల్ హైవేలో కూల్చివేసిన పాఠశాల భవనాలు

రొంపిచెర్ల: మండలంలోని బండకిందపల్లె యూపీ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి రూ.46 లక్షలు మంజూరయ్యాయి. నేషనల్ హైవే విస్తరణలో బండకిందపల్లె పాఠశాల గదులు కూల్చివేశారు. దీంతో నష్ట పరిహారంగా రూ.26 లక్షలను ఇచ్చారు. ఈ నిధులతో తరగతి గదుల నిర్మాణం చేయలేమని, అదనంగా నిధులు మంజూరు చేయించాలని ఎంపీటీసీ లక్ష్మీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి అదనంగా ప్రభుత్వం నుంచి మరో రూ.20 లక్షలను మంజూరు చేయించారు. ప్రస్తుతం మూడు గదుల నిర్మాణాన్ని చేపట్టారు. అలాగే విద్యార్థులకు సౌకర్యంగా రూ.లక్షతో తాత్కాలికంగా రేకుల షెడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీటీసీ లక్ష్మీ తెలిపారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పుంగనూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు పరిష్కరించనున్నట్టు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలో జూలై 1 నుంచి ప్రారంభిస్తామన్నారు. ప్రతి కుటుంబాన్నీ కలుస్తామన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు టీములుగా విభజించి మండలంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

ఉచిత కంటి వైద్యశిబిరం


రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పలమనేరు: పట్టణ సమీపంలోని లయన్స్ సేవా కేంద్రంలో కుప్పం పీఈఎస్ ఆ స్పత్రి వారు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యపరీక్షలకు మంచి స్పందన లభించింది. ఈ క్యాంపులో 78 మంది కంటి పరీక్షలను చేసుకోగా వీరిలో 18 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రవి, చంద్రయ్య శెట్టి, పూగొండి, రఘురాం పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతి లేదు

రామకుప్పం: రామకుప్పంలో సోమవారం ధర్నాకు ఎలాంటి అనుమతులు లేవని కుప్పం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రియాజ్ అహ్మద్ తెలిపారు. అంబేడ్కర్ విగ్రహం ఎదుట టీడీపీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉదయం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం ఉందని.. అనుమతులు లేకుండా ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిన్నారులకు దుస్తుల వితరణ


దుస్తులు అందజేస్తున్న కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి రాజేష్‌బాబు

బైరెడ్డిపల్లె: మండలవ్యాప్తంగా పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఆదివారం కళాతరంగిణి సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా తల్లిదండ్రులు కోల్పోయిన కుటుంబాలకు, పేద కుటుంబాలకు దుస్తులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బక్రీద్‌ను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్టిస్ట్ మస్తాన్, సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ అగ్రహారంలో త్రైత సిద్ధాంత ధర్మప్రచారం


టీఎస్ అగ్రహారంలో త్రైతసిద్ధాంత ధర్మప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలోని టీఎస్ అగ్రహారంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి పలమనేరు కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంతంపై ప్రచార కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు భగవద్గీత గ్రంథాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. శ్రీకృష్ణుణ్ని గురువుగా భావించి గురుపూజ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఇందులో భాస్కర్, బాలాజీ, రాజేంద్ర, హేమంత్, రెడ్డి జ్ఞానవతి, జ్యోతి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరలో ఎమ్మెల్యే


గంగమ్మ సేవలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి అమ్మవారి శిరస్సును పుర వీధుల్లో ఊరేగించారు. అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మసేవలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ ఎగువ కూర్మాయి గ్రామంలో ఆదివారం జరిగిన గంగమ్మజాతరలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. ఆయనకు పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, సర్పంచ్ గోవిందస్వామి, వైస్ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా ఇంటర్ క్లబ్ చెస్ టోర్నమెంట్


చెస్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పుంగనూరు: పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో ఆదివారం గురుకులం ఇంటర్ క్లబ్ ప్రొఫెనల్ చెస్ టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగింది. హెచ్ఎం రుద్రాణి ఆధ్వర్యంలో విద్యార్థులు చెస్ పోటీల్లో పాల్గొన్నారు. హెచ్ఎం మాట్లాడుతూ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు జూలై 2న చిత్తూరులో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. కాగా 14 మంది సభ్యులతో జరిగే టోర్నమెంట్‌కు పుంగనూరు జెడ్పీ హైస్కూల్ నుంచి ఏడుగురు ఎంపిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఈ పోటీల పర్యవేక్షణలో పాఠశాల కమిటీ చైర్మన్ గోపి, ఉపాధ్యాయులు జ్యోతి, అన్నాదొరై, రాధిక, రెడ్డిరాజేశ్వరి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గడపగడపకు..

వి.కోట: మండలంలోని యాలకల్లు పంచాయతీలో సోమ, మంగళవారాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ యువరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని పేర్కొన్నారు. సోమవారం ఎం.ఎం.కుంట, కల్లుపల్లి, వైసీ బండపల్లె, యాలకల్లు గ్రామాల్లో జరుగుతుందన్నారు. మంగళవారం కేపీబండ, తిమ్మరాజుపురం, ఎర్రనాగేపల్లి గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతారని తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు.

గ్రామీణులకు జలజీవం

- 6 మండలాల్లో 529 ట్యాంకుల నిర్మాణం
- రూ.87 కోట్లు ఖర్చు
- ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరా
- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి కృషి ఫలితం


పుంగనూరులో నిర్మించిన ఆర్‌వో ప్లాంటును ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం సమస్య లేకుండా తాగునీటిని అందించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి సంకల్పించారు. ఇందులో భాగంగా జలజీవన్ మిషన్ కింద రూ.87 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపులై న్లు, బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా ఇంటింటికీ కొళాయిలు వేసి నిరంతరాయంగా మంచినీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ట్యాంకుల నిర్మాణం

జలజీవన్ మిషన్ కింద తొలివిడతలో ఆరు మండలాల్లో 164 ట్యాంకులు నిర్మించారు. ఇందుకు గాను తొలి విడతలో రూ.27 కోట్లు మంజూరైంది. అలాగే రెండవ విడతలో 375 ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చి రూ.60 కోట్లు మంజూరు చేసింది. ఒక్కొక్క ట్యాంకును రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలతో సుమారు 30 వేల లీటర్ల నుంచి 2 లక్షల లీటర్ల సామర్థ్యం ఉండేలా నిర్మిస్తున్నారు. రెండు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. పనులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఇంటింటికీ కొళాయి

నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో పైపులైన్లు, బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటింటికీ కొళాయిలు వేసి నీటిని సరఫరా చేయనున్నారు.

ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు

పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి తన నిధులతో ఆర్‌వో ప్లాంట్లను, సోలార్ ఆర్‌వో ప్లాంట్లను నిర్మించే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే 144 ప్లాంట్లను నిర్మించారు. ఇందుకు గాను సుమారు రూ.7 కోట్లు ఖర్చు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఆయా పంచాయతీలకు అప్పగించి, ప్రజలకు ఎప్పటికప్పుడు సురక్షిత మంచినీటిని అందించేలా చర్యలు చేపట్టారు.


పుంగనూరులో చురుగ్గా జరుగుతున్న ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం

గండికోట జలాలు

పుంగనూరులో మంచినీటి సమస్యకు చెక్ పెట్టేందుకు కడప జిల్లాలోని గండికోట ప్రాజెక్టు నుంచి పైపులైన్ల ద్వారా నీటిని తరలించే కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. దీని ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

దాహార్తి తీర్చేందుకే..



పడమటి నియోజకవర్గంలో 30 ఏళ్లుగా మంచినీటి కోసం ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. గత పాలకులు మంచినీటిని కూడా అందించలేకపోయారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో పుంగనూరులో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాం. ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గ్రామానికీ మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే గండికోట జలాలను తీసుకొచ్చి ఇంటింటికీ నీరు అందించే మహత్తర కార్యక్రమం త్వరలోనే పూర్తి చేసి పుంగనూరు ప్రజల దాహార్తిని తీరుస్తాం. - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సల్లాపురెమ్మ జాతర ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో సల్లాపురెమ్మ

శాంతిపురం: మఠం పంచాయతీలోని వెంకటేషపురంలో ఐదు రోజుల పాటు జరగనున్న శ్రీఆదిపరాశక్తి సల్లాపురెమ్మ జాతర ఆదివారం ప్రారంభమైంది. తొలి రోజు నిమ్మనపల్లి గ్రామస్తు లు ఉభయదారులుగా అభిషేకం, అంకురార్పణ చేశారు. రాత్రి నెల్లూరుకు చెందిన మహిళా కళాకారులతో కోలాటాల ప్రదర్శన నిర్వహించారు. సోమవా రం రాత్రి సల్లాపురెమ్మ, గంగమ్మ, పెద్దమ్మ, అభయ ఆంజనేయస్వామి వారిని వెండి పల్లకిపై ఊరేగిస్తామని నిర్వాహకులు తెలిపారు.